అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి

బియ్యం అందజేత

బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి

ఎల్లారెడ్డి, నవంబర్ 22: నాగిరెడ్డిపేట మండలంలోని ఎర్రకుంట తండాకు చెందిన పీర్యానాయక్ నివాసపు గుడిసె మంగళవారం రాత్రి కాలి పోయింది. బాధిత కుటుంబాన్ని నాగిరెడ్డిపేట జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. వారికి 50కిలోల బియ్యాన్ని అందజేశారు. అధైర్యపడొద్దని, అండగా ఉంటామని భరోసా కల్పించారు. నాయకులు హరిలాల్ నాయక్, వస్రం నాయక్, బాల్యానాయక్ ఉన్నారు.

పోలీసుల కవాతు

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

గాంధారి, నవంబర్ 22: త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల సంద ర్భంగా బుధవారం మండలకేంద్రం గాంధారితోపాటు గండివేట్, సీతాయి పల్లి గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీని వాసులు, సదాశివనగర్ సీఐ రామన్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌బీ బలగాలు కవాతులో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..ఎన్ని కలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ప్రజలు సహకరించా లని కోరారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతా వరణంలో ఓటు వేయాలన్నారు. కవాతులో గాంధారి ఎస్సై ప్రేమ్‌దీప్, ఎస్ఎస్‌బీ బలగాలు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

హాజీపూర్ హనుమాన్ ఆలయంలో హారతి తీసుకుంటున్న ఎమ్మెల్యే సురేందర్, వృద్ధుడిని పలుకరిస్తున్న ఎమ్మెల్యే, జాజాలకు బోనాలు, హారతులతో స్వాగతం పలుకుతున్న ప్రజలు

బాండు పేపర్లు రాసిస్తే.. ప్రజలు ఓటేయరు

• నాయకుడిని నమ్మితేనే ఓటెస్తరు • ఎమ్మెల్యే జాజాల సురేందర్ • ఎల్లారెడ్డి మండలంలో ఎన్నికల ప్రచారం

లక్ష్మాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 22: నాయకున్ని నమ్మితేనే ప్రజలు ఓట్లు వేస్తారు కానీ.. బాండ్ పేపర్లు రాసిస్తే ఓట్లు పడు తాయా..? అని ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రశ్నించారు. ఎల్లారెడ్డి మండలంలోని జాన్‌కం పల్లి ఖుర్దు, లక్ష్మాపూర్, హాజీ పూర్, హాజీపూర్ సడాక్‌తండా, కట్టకింది తండా, బాలాజీనగర్ తండా, జిత్యాతండా, కొక్కొండ, అడ్విలింగాల్, గండిమాసాని పేట్, మీసానిపల్లి, భిక్నూర్, శివ్వాపూర్, కళ్యాణి, తిమ్మారెడ్డి, తిమ్మారెడ్డి తండా, అన్నాసాగర్, వెంకటాపూర్, వెల్లుట్ల, వెల్లుట్లపేట, సోమార్‌పేట్ గ్రామాల్లో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. మంగళహారతులిచ్చి తిలకాలు దిద్ది.. 'అన్నా.. నీ వెంట మేమున్నాం..' అంటూ మద్దతు పలికారు. ఆలయాల్లో పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రజలతో మమేకమై తన ప్రచా రాన్ని కొనసాగించారు. గ్రామస్తులు నృత్యాలు చేస్తూ.. పటాకులు కాలుస్తూ,, బోనాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొట్లాడి తెచ్చు కున్న తెలంగాణలో మన బతుకులు ఇంతగా మారతాయని అనుకున్నామా.. అప్పటికి, ఇప్పటికి పరిస్థితి ఎలా మారిందో గమనించాలన్నారు. చెప్పింది చెప్పినట్లు చేసేదే బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. అధికారమే పరమావధిగా పెట్టుకొని, ఎన్నికల సమయంలో ఎందరో వస్తుంటారని, కల్లబొల్లి మాటలు చెబుతుంటారని, వారి మాటలను నమ్మి ఓటు వేయొద్దన్నారు. కార్యకర్తలతో ప్రమాణాలు చేయిం చుకొని పనిచేయించుకునే వాడు నాయకుడు అవుతాడా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా గెలిచినా మీతోనే ఉంటానని మాట ఇచ్చి నిలుపుకున్నానని తెలిపారు. డబ్బులు వెదజల్లి, ప్రమాణాలు చేయించి, బాండ్ పేపర్లు రాసిచ్చి కనుమరు గయ్యే నాయకుడు కావాలా.. మీ మధ్యనే ఉంటూ మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకునే నాయ కుడు కావాలో నిర్ణయించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ మరో సారి అధికారంలోకి వస్తే సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.మూడు వేల ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. కాంగ్రె సోళ్లు మూడు గంటల కరెంటు ఇస్తా మని అంటున్నారని, ఆ కరెంటుతో వ్యవసాయం ఎట్లా ముంగట పడు తది అని ఆయన ప్రశ్నించారు.

ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే జనా ర్దన్‌గౌడ్, ఎల్లారెడ్డి బల్దియా చైర్మన్ కుడుముల సత్యనారాయణ, జడ్పీ టీసీ ఊషాగౌడ్, ఎల్లారెడ్డి, వెల్లుట్ల సొసైటీల చైర్మన్లు ఏగుల నర్సింహులు, పటేల్ సాయిలు, గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యంరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జలం ధర్‌రెడ్డి, నాయకులు కృష్ణాగౌడ్, సాయిప్రకాశ్ దేశ్‌పాండే, దుద్దుల సాయిరాం, బోనగిరి ఎల్లయ్య, శ్రావణ్‌కుమార్, ప్యాలాల రాములు, నునుగొండ శ్రీనివాస్, అరవింద్‌గౌడ్, నక్క గంగాధర్, ముజ్జు, ఇమ్రాన్, మెట్రో యూనుస్, బైండ్ల పోచయ్య, గంగారెడ్డి, అబ్దుల్ అలీ, బిట్ల సురేందర్, ఎడ్ల కిషన్, గాదె తిరుపతి, బబ్లూ, రవీందర్‌గౌడ్, భీమ్లానా యక్, కిష్టారెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు సదాశివనగర్‌లో ఎమ్మెల్యే సురేందర్ ప్రచారం

సదాశివనగర్, నవంబర్ 22: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జాజాల సురేం దర్ గురువారం సదాశివనగర్ మండలంలోని 14 గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటా రని పార్టీ మండల అధ్యక్షుడు బోల్లిపెల్లి మహేం దర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8:30 గంటలకు యాచారం గ్రామంలో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం ఉత్తునూర్, వజ్జపల్లి, దగ్గి, తిమ్మోజి వాడి, తుక్కోజివాడి, కల్వరాల్, భూంపల్లి, లింగంపల్లి, మోడెగామ, పద్మాజివాడి, మల్లుపేట్ గ్రామాల్లో ప్రచారం ఉంటుందని తెలిపారు. ప్రచా రంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

రౌడీ రాజకీయాలు మంచిది కాదు

బీఆర్ఎస్‌లో చేరిన లింగంపల్లి, రామక్కపల్లి గ్రామాల యువకులు

ఎల్లారెడ్డి, నవంబర్ 22: రౌడీ రాజకీయాలు చేయడం మంచిది కాదని నాగిరెడ్డిపేట మండలంలోని లింగంపల్లి, రామ క్కపల్లి గ్రామాల యువకులు అన్నారు. రెండు గ్రామాలకు చెందిన యువకులు బుధవారం జడ్పీటీసీ ఉమ్మన్నగారి మనోహ

బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

ర్‌రెడ్డి సమక్షంలో పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సంక్షే మాన్ని కోరే రాజకీయాలు చేయాలి గానీ, ధనబలం చూపించి గుండాగిరీ చేసేవారికి ప్రజాక్షేత్రంలో ఓటమి తప్పదన్నారు. కరో నాతో రెండు సంవత్సరాలు గడిచినా.. మిగి లిన కొద్ది సమయంలోనే ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. పల్లెల్లో పట్టణాలతో సమానంగా అభివృద్ధి కొన సాగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కాశీ నారాయణ, నాయకుడు కృష్ణారెడ్డి, రెండు గ్రామాల యువకులు పాల్గొన్నారు.

క్రీస్తు చూపిన మార్గంలో నడవాలి

మెదక్ డయాసిస్ చైర్మన్ ఎబినైజర్

పాల్గొన్న క్రిస్టియన్లు

మాట్లాడుతున్న ఎబినైజర్

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 22: ప్రతిఒక్కరూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలని మెదక్ డయాసిస్ చైర్మన్ రెవరెండ్ జార్జ్ ఎబినైజర్ అన్నారు. మంగ శవారం రాత్రి నిర్వహించిన ఎల్లా రెడ్డి సీఎస్ఐ చర్చి 11వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ విలువలు కలిగి జీవించాలని, క్రీస్తు చూపిన మార్గం అందరికీ అనుసరణీయమని తెలిపారు. అనంతరం సామూహిక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఎస్ఐ చర్చి ఫాదర్ రెవరెండ్ ప్రభాకర్, మెదక్ డయాసిస్ ప్రాపర్టీ సెక్రటరీ సాలమన్‌రాజ్, స్థానిక సంఘ పెద్దలు రాజశేఖర్, ప్రభు కుమార్, బ్రహ్మయ్య, రేవతి, సంహిత, విజయ్, కాంతి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న మాలధారులు, భక్తులు

అయ్యప్ప స్వామి మండల దీక్షలు ప్రారంభం

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 22: ఎల్లారెడ్డి అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం పలువురు భక్తులు మాలను ధరించి మండల దీక్షలకు శ్రీకారం చుట్టారు. ఉదయం స్వామి వారికి ఆలయపూజారి శ్రీనివాస్‌రావు, ముదిగొండ చంద్రం గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎల్లా రెడ్డి, బాచుపల్లి, భవానీపేట్, తడ్కల్ గ్రామాలకు చెందిన పలువురు యువ కులు మాలను ధరించారు. అనంతరం వారికి చంద్రం గురుస్వామి మండల కాలంలో పాటించవలసిన నియమాలు, విధివిధానాలపై అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాలధారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.